బాలగ్రామ్ సేవలు అద్భుతం

బాలగ్రామ్ నిర్వాహకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

యాచారం, ఫిబ్రవరి 18 : బాలగ్రామ్ సేవలు అద్భుతంగా ఉన్నాయ ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మండ లంలోని తక్కళ్లపల్లితండా సమీపంలో ఉన్న బాలగ్రామ్ అనాథాశ్రమ వా ర్షికోత్సవానికి ఆదివారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడా రు. బాలగ్రామ్ ద్వారా అనాథ పిల్లలు, బాలగ్రామ్ కంటి దవాఖాన ద్వారా పేదలకు అందుతున్న సేవలను నిర్వాహకులు ఎమ్మెల్యేకు వివ రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవతాదృ క్పథంతో అనాథ పిల్లలను చేరదీసి వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడం ఎంతో అభినందనీయమన్నారు. కంటి దవాఖాన ద్వారా పేదలకు ఉచితంగా పరీక్షలు, కంటి ఆపరేషన్లు చేయడం సంతో షకరమన్నారు. బాలగ్రామ్‌లో మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బాలగ్రామ్ నిర్వాహకులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనులు ప్రారంభం

ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలోని తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో సోమవారం పలు అభివృద్ధి కార్యక్ర మాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హాజరు కాను న్నట్లు చైర్‌పర్సన్ అనురాధ తెలిపారు. కమ్మ గూడ, తుర్కయంజాల్ గ్రామాల్లోని పలు వార్డుల్లో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమా లకు శంకుస్థాపన చేయడంతోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన సమీక్ష నిర్వ హిస్తారన్నారు.

సతీశ్‌నాయర్ అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే

కొత్తూరు, ఫిబ్రవరి 18: గురుస్వామి సతీశ్‌నా యర్ అంత్యక్రియలో మాజీ ఎమ్మెల్యే అంజ య్యయాదవ్ పాల్గొన్నారు. ఆదివారం అతడి అంత్యక్రియలు నివాసముంటున్న పాలమా కుల గ్రామంలో నిర్వహించారు. అంత్యక్రి యల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంత్యక్రియల్లో కౌన్సిలర్ మాదారం నర్సిం హాగౌడ్, బీఆర్ఎస్ నాయకుడు దేవేందర్, స్థానిక ప్రజలు, అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

ఆరోగ్య శిబిరంలో 32 మందికి పరీక్షలు

ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలు

చేవెళ్లటౌన్, ఫిబ్రవరి 18: ప్రతి ఒక్కరూ ఉచిత వైద్య శిబిరాలను విని యోగించుకోవా లని రంగారెడ్డి జిల్లా హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నిహార్ అ హ్మద్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సీపీఐ ఫేస్-2 కాల నీలో హైదరాబాద్‌లోని సోమాజిగూడలోని సీఎస్‌సీ హెల్త్ కేర్ ఆధ్వ ర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నా రు. ఈ శిబి రంలో 32 మందికి పరీక్షలు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు మహ్మద్ మస్తాన్, సాయితేజ, రాజశ్రీ, అబూ సోఫి యాన్, సందీప్, పీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామస్వా మి, మండల కార్యదర్శి సత్తిరెడ్డి, మహిళా సమాఖ్య మండల అధ్యక్షు రాలు మంజుల, సుగుణమ్మ, వెంకటమ్మ, భాగ్యమ్మ, సత్యనారాయణ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న విద్యానగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాషా, సభ్యులు

ఆమనగల్లు, ఫిబ్రవరి 18 : ఆమనగల్లు మున్సిపాలిటీలోని విద్యానగర్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి ఆదివారం కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాషా ఆధ్వర్యం లో స్థానికులు వినతిపత్రం అందజేశారు. లోవోల్టేజీ, తాగునీరు సమ స్యను పరిష్కరించాలని.. అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, సీసీ రోడ్లు నిర్మించాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో కాలనీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు శేఖర్, జనరల్ సెక్రటరీ జంగయ్య, కోశాధికారి సుదర్శన్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ వెంకటేశ్వర్‌రెడ్డి, ముఖ్య సలహాదారులు పత్యానాయక్, పర్వతాలు, సత్యం ఉన్నారు.

విద్యార్థినులు లక్ష్య సాధనకు కృషిచేయాలి

వీడ్కోలు పార్టీలో పాల్గొన్న ముఖ్య అతిథికి సన్మానం చేస్తున్న చేవెళ్ల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి

మొయినాబాద్, ఫిబ్రవరి 18 : విద్యార్థినులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని.. దానిని సాధించేం దుకు కృషి చేయాలని గాంధీ కింగ్ ఫౌండేషన్ అధ్య క్షుడు ప్రసాద్ గొల్లనపల్లి అన్నారు. తోలుకట్టా గ్రామ సమీపంలో ఉన్న సాంఘిక సంక్షేమ చేవెళ్ల గురుకుల బాలి కల పాఠశాలలో ఆదివారం తొమ్మిదో తరగతి విద్యార్థినులు టెన్త్ విద్యార్థినులకు వీడ్కోలు పార్టీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ లక్ష్యాన్ని నిర్దేశించు కుని.. దానిని సాధిం చేందుకు విద్యార్థినులు కృషి చేయాలని సూచించారు. కార్యక్ర మంలో భాస్కర మెడికల్ వైద్యశాల వైద్యు రాలు క్రాంతి, చేవెళ్ల గురుకుల బాలికల పాఠ శాల ప్రిన్సిపాల్ రమాదేవి, శంకర్‌పల్లి గురు కుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ జయమ్మ, బంట్వారం బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఆమనగల్లు, ఫిబ్రవరి 18 : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన ఆమనగల్లు పట్టణంలో జరిగింది. ఎస్ఐ బాల్‌రామ్ కథనం ప్రకారం..ఆమనగల్లు మండలంలోని మేడిగడ్డ తండాకు చెందిన వడ్త్యావత్ కృష్ణ (41) కూరగాయలు తీసుకొచ్చేందుకు తన బైక్‌పై మేడిగడ్డ నుంచి ఆమనగల్లుకు బయలుదేరాడు. ఆమనగల్లు పట్టణంలోని శ్రీశైలం జాతీయ రహదారిపై బైక్ అదుపుతప్పి కిందపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో అతడిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఒవైసీ దవాఖానకు తర లించగా.. అక్కడ చికిత్స పొందుతూ ఆదివా రం మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసును నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రేపటి నుంచి లక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు

- ఏడు రోజులపాటు నిర్వహణ
- ఏర్పాట్లు చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు
- ఉత్సవాలకు హాజరుకావాలని మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వానం

కడ్తాల్, ఫిబ్రవరి 18 : మండల కేంద్రంలో కొలువైన లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ ఆలయంలో ప్రతి ఏటా మాఘ మాసంలో బ్రహ్మోత్స వాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. ఫిబ్రవరి 20 నుంచి 26 వరకు ఏడు రోజులపాటు జరిగే బ్రహ్మోత్స వాలను వైభవంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకు లు, ఉత్సవ కమిటీ సభ్యులు, అర్చకులు ఏర్పాట్లు చేస్తున్నా రు. ఈ సందర్భంగా ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. ప్రధాన పురోహితుడు వెంకటేశ్వరశర్మ పర్యవే క్షణలో ఆలయ అనువంశీక అర్చకులు రఘురాం, వేణుగో పాల్, శ్రీధర్, శ్రీమన్నారాయణ, వెంకటేశ్, కృష్ణ, నర్సింహ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ప్రజాప్ర తినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొననున్నారు.

ఆలయంలో కొలువైన దేవతామూర్తులు



కడ్తాల్ మండల కేంద్రంలోని లక్ష్మీచెన్నకేశవ ఆలయం

బ్రహ్మోత్సవాల వివరాలు..

ఫిబ్రవరి 20న స్వస్తిపుణ్యాహవాచనం, విష్వక్సేన పూజ, అఖండ దీపారాధన, ధ్వజారోహణం, అంకురార్పణ, 21న అమ్మవారికి ప్రత్యే క పూజలు, లలితాసహస్రనామ పారా యణం, రాత్రివేళల్లో స్వామి వారి ఎదురుకోళ్లు, 22న ఉదయం ఆలయంలో దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం స్వామి వారి కల్యాణం, రాత్రి భజన కార్యక్ర మాలు, తెల్లవారుజామున 3 గంటలకు శివాలయం దగ్గర అగ్ని గుండాలు, 23న ఉదయం లక్షపుష్పార్చన, స్వామి వారికి ప్రత్యే క పూజలు, విష్ణుసహస్రనామ పారాయణం, రాత్రివేళల్లో పుష్పమాల సేవ (చిన్నతేరు), కడ్తాల్ భజన బృందంచే హనుమాన్ చాలీసా పఠ నం, భజన కార్యక్ర మాలు, 24న ప్రత్యేక కుంకుమార్చనతో సహస్రనామ పారాయణం, రాత్రి బ్రహ్మ రథోత్సవం (పెద్దతేరు), 25న హనుమాన్ చాలీ సాపఠనం, పారాయణం, ఆకుపూజలు, పారిజాత పుష్పార్చన, 26న అమ్మవారికి కుంకుమార్చన, ప్రత్యేక పూజలు, మధ్య హ్నం చక్రతీర్థం, స్వామివారిని గరుడసేవలో ఊరేగింపు, రాత్రి నాగవ ల్లి నిర్వహణతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్లు వేణుగోపాల్, ఆంజనేయులు, ప్రధాన అర్చకులు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని విజయవంతం చేయాలన్నారు.

ముగిసిన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు

మక్తమాదారం గ్రామంలో కొలువైన రుక్మిణీసత్య భామ సమేత వేణుగోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఆది వారం ముగిశాయి. చివరి రోజు ఆలయంలో ఆలయ అను వంశీక అర్చకులు తిరుమల వింజమూరు రామానుజాచా ర్యులు, ఆదితాచార్యులు, నిత్య నిధి, మహాపూర్ణాహుతి, చక్రస్నానం, ధ్వజారోహణం, పుష్పాయాగం, తదితర పూజాకార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు చివరి రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు నర్సింహా, బీచ్యానాయక్, గౌడ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత

మండల కేంద్రంలో వారం రోజులపాటు జరుగనున్న లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను ఆదివారం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. వారిలో మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ వేణుగోపాల్, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆంజనేయులు, నాయకులు రామచంద్రయ్య, అశోక్, రాజేందర్‌యాదవ్ ఉన్నారు.

రేపు గిరిజామృత లింగేశ్వరస్వామి కల్యాణం

షాద్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 18: బీష్మ ఏకాదశిని పురస్కరించుకుని షాద్‌నగర్ మున్సిపాలిటీలోని శివమారుతిగీతా అయ్యప్ప మందిరంలో గిరిజామృత లింగేశ్వరస్వామి (పార్వతీ పరమేశ్వరుల) కల్యా ణోత్సవాన్ని మంగళవారం నిర్వహించ నున్నట్లు దేవాలయ కమిటీ సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామివారికి సుప్రభాతం, అభిషేకం, ఎదు ర్కోలు వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రతి సంవత్సరం బీష్మ ఏకాదశి రోజున గిరిజామృత లింగే శ్వరస్వామి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కల్యాణం అనం తరం శివస్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

పీఎం కిసాన్ ఈ-కేవైసీ చేయించుకోవాలి

గుండాలలో పీఎం కిసాన్ ఈ-కేవైసీ అప్‌డేట్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఏవో తులసి

చేవెళ్ల రూరల్, ఫిబ్రవరి 18 : పట్టాదారు పాసుపుస్తకం ఉండి పీఎం కిసాన్ డబ్బులు బ్యాంకు ఖాతాల్లో పడుతున్న రైతులు ఈకేవైసీ అప్‌డేట్ ప్రక్రియను తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసా యశాఖ అధికారిణి తులసి సూచించారు. మండలంలోని గుండాల గ్రామంలో ఆదివారం ఏవో తులసి పర్యటించి మండల వ్యవ సాయ విస్తరణాధికారులు నిర్వహి స్తున్న పీఎం కిసాన్ ఈకేవైసీ అప్‌డేట్ ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 92 శాతం పీఎం కిసాన్ ఈకేవైసీ అప్‌డేట్ ప్రక్రియ పూర్తైందని.. మిగతా రైతులు త్వరగా చేయించుకోవాలని సూచించారు. లేకపోతే తదుపరి విడుత డబ్బులు ఖాతాల్లో జమ కావని సూచించారు. అదేవి ధంగా బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ అనుసంధానం చేయించు కోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి జి స్వాతిప్రియ, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆడపడుచు వివాహానికి ఆర్థిక సాయం

ఆమనగల్లు, ఫిబ్రవరి18 : మండలంలోని మేడిగడ్డ తండాకు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన వడ్త్యావత్ మల్య, కిషన్ దంపతుల కుమార్తె వివాహానికి తండాకు చెందిన యువనాయకుడు రాత్లావత్ రమేశ్ రూ. 10వేల ఆర్థిక సాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ సం దర్భంగా రమేశ్ మాట్లాడుతూ తండాలో నిరుపేద కుటుంబానికి చెందిన ఏ ఆడపడుచు వివాహానికైనా రూ. 10 వేలు అందిస్తానన్నా రు. కార్యక్రమంలో జయరాంనాయక్, నందు రాథోడ్, వినోద్ నాయక్, కిషన్ నాయక్ పాల్గొన్నారు.

కొలిచిన వారికి కొంగు బంగారం సమ్మక్క సారక్క

- 23, 24వ తేదీల్లో రాజేంద్రనగర్‌లో అమ్మవార్ల జాతరకు ఘనంగా ఏర్పాట్లు
- మేడారంలో జాతర లాగే ఇక్కడ పూజలు

రాజేంద్రనగర్‌లో రంగులు దిద్దుకుంటున్న సమ్మక్క సారక్క దేవాలయం

బండ్లగూడ, ఫిబ్రవరి 18: కొలిచిన వారికి కొంగు బంగారంగా ప్రసిద్ధి చెందిన 'సమ్మక్క సారక్క' పండుగను రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో జరుపుకునేందుకు నిర్వహకులు అన్ని ఏర్పాటు పూర్తి చేశారు. రాజేంద్రనగర్‌లోని మానస హిల్స్ వెళ్లె దారిలో వెలిసిన 'స మ్మక్క సారక్క' దేవాలయంలో మేడారం జాతర రోజే ఇక్కడ పండుగను జరుపుకుం టారు. ఈ పండుగకు వారం రోజుల ముందు నుంచే ఏర్పాటు చేస్తారు. అమ్మవారి దేవాల యాలకు రంగులు అద్దడం, దేవాలయం పరి సరా ప్రాంతాల్లో వెలసిన పిచ్చి మొక్కలను తొలగించి రోడ్లును ఏర్పాటు చేస్తారు. ప్రతి ఏడాది మాఘమాసం పున్నంరోజున అమ్మ వార్లను ఎదుర్కొలు తీసుకువచ్చి గద్దెపై నిలు పుతారు. ఈ నెల 23, 24 తేదీల్లో ఈ పండు గను నిర్వహిస్తున్నారు. కిస్మత్‌పూర్ గ్రామానికి చెందిన నీరుడు చంద్రకుమార్ కుటుంబ సభ్యులు ఇక్కడ పూజారులుగా వ్యవహరిస్తుం టారు. మేడారంలో జాతర వలే ఇక్కడ వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించడం అనవా తీగా వస్తుందని స్థానికులు చెబుతున్నారు. బంగారం(బెలం)తో అమ్మవారికి పూజా కార్యాక్రమాలు చేయడం జరుగుతుందని, ప్రతి ఏడాది నిర్వహించే ఈ జాతర వేడుక లకు రాజేంద్రనగర్ పరిసర ప్రాంతాలతో పాటు రంగారెడ్డి జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలి వచ్చి మొక్కులను తీర్చుకుంటారు. ఈ జాత రకు వచ్చే భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకుంటారు. భోజనం, తాగు నీటి వసతితో పాటు ఎండ తగలకుండా టెంట్లను కూడా ఏర్పాట్లు చేస్తారు.

17 ఏండ్లుగా నిర్వహిస్తున్నాం..

రాజేంద్రనగర్ మానస హిల్స్ దారిలో వెలిసిన సమ్మక్క సార లమ్మ దేవాలయంలో గత 17 ఏండ్లుగా ఇక్కడ పూజలు నిర్వ హిస్తున్నాం. వేలాది సంఖ్యలో వచ్చే భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. జాతరకు పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులతో పాటు స్థానిక నాయకులు కూడా వస్తారు. అందుకు తగిన చర్యలు చేపట్టాం. ఈసారి భక్తులు పెద్ద ఎత్తున వస్తారని ఆశిస్తున్నాం.

- చంద్రకుమార్, నిర్వాహకుడు

ఎమ్మెల్యే సంతాపం

సతీశ్‌నాయర్ గురుస్వామి మృతికి సంతాపం తెలుపుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, తదితరులు

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 18: శంషా బాద్ మండలంలోని పాలమాకుల గ్రామా నికి చెందిన సతీశ్‌నాయర్ గురుస్వామి(70) ఆనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ఆయన స్వగృహానికి చేరుకొని సంతాపం తెలి పారు. ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గణేశ్‌గుప్త, శంషాబాద్ మున్సి పల్ వైస్ చైర్మన్ బండి గోపాల్‌యాదవ్, నార్సింగి మార్కెట్ కమిటి చైర్మన్ వెంకటేశ్ గౌడ్, సహకార సంఘం చైర్మన్ శ్రావణ్‌గౌడ్, నీరటి రాజుముదిరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, గూడల కృష్ణగౌడ్, కిరణ్‌గౌడ్‌లతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఆనాటి గురువులతో పూర్వ విద్యార్థులు

ఆమనగల్లు, ఫిబ్రవరి 18 : ఆమనగల్లు వివేకా విద్యాభారతి ఉన్నత పాఠశాలకు చెందిన 2001-2002 బ్యాచ్ పదోతరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం కడ్తాల్ మండలం, మైసిగండిలోని ఓ కల్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా చిన్ననాటి మిత్రులు కలుసుకుని తమ జ్ఞాప కాలను గుర్తు చేసుకున్నారు. ఆనాటి గురువులు వెంటేశ్వరశర్మ, కన్నా జీ, శివలింగం, యాదయ్య, ఆశలత, సుమతిలను శాలువాలు, పూల మాలతో సత్కరించారు. కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు దేవేందర్, సాయి, ఉదయ్‌కుమార్, వెంకటర మణ, వెంకటరాఘవ, రాజేంద్ర ప్రసాద్, అనిత, అరుణ, సూర్య చంద్రిక, సుజాత తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ కోతలు.. ఎండుతున్న పంటలు

రాయన్నగూడలో ఎండిపోతున్న వరిపంటను చూపుతున్న రైతు ఎల్లయ్యయాదవ్

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 18: కరెంట్ కోతలతో.. విద్యుత్ సరఫరా పూర్తిగా అస్తవ్య స్తంగా మారింది. నీళ్లు లేక ఎండిపోయిన పంటలను చూస్తు రైతులు రోదిస్తున్నారు. దీంతో శంషాబాద్ మండలంలోని రాయన్న గూడ గ్రామంలో వరి పంటలు ఎండిపోతు న్నాయని స్థానిక రైతులు ఎల్లయ్యయాదవ్‌తో పాటు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. గత నెల రోజుల నుంచి రాయన్నగూడలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపో వడంతో వరిపంటలు ఎండిపోతున్నాయని, సంబంధిత అధికారులు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని రైతులు ఆరోపించారు. గ్రామంలో దాదాపు 100 ఎకరాలలో వరి పంట పూర్తిగా ఎండిపోతుందని, విద్యుత్ అధికారులు చెప్పిన వారి నుంచి సరైన స్పందన రాకపోవడమే కాకుండా రైతులకు ఇవ్వాల్సిన కరెంట్ ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు కోతలు లేకుండా కరెంట్ సరఫరా చేయాలని కోరుతున్నారు.

బైపాస్‌లో మురుగు పరుగు..

- దుర్వాసనను భరించలేకపోతున్న స్థానికులు, వాహనచోదకులు
- అధికారులు స్పందించాలని విజ్ఞప్తి

బైపాస్‌రోడ్డులో పారుతున్న మురుగునీరు

ఇబ్రహీంపట్నం రూరల్, ఫిబ్రవరి 18 : ఇబ్రహీంపట్నం మున్సిపాలి టీ పరిధిలోని మంచాల రోడ్డు నుంచి రాయపోల్ రోడ్డుకు వెళ్లే బైపాస్ రోడ్డులో మురుగు పొంగిపొర్లడంతో దుర్వాసన భరించలేకపోతున్నా మని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇబ్రహీంపట్నం మున్సి పాలిటీలోని పలు కాలనీలకు చెందిన మురుగు ప్రతిరోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు బైపాస్ రోడ్డుపై పారుతుండడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వాహనచోదకులు, పాదచారులు పేర్కొంటున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.